క్లుప్తంగా

ఉచిత కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

కొండపి(సింగరాయకొండ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత కోర్సులను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు తెలియజేశారు. కొండపిలోని స్కిల్ హబ్ సెంటర్ ద్వారా మెషీన్ ఆపరేటర్ (టైలరింగ్), డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో మూడు నెలలుపాటు ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పదో తరగతి, ఐటీఐ చదివి 16 నుంచి 40 ఏళ్ల వయసున్న వారు అర్హులని స్పష్టం చేశారు. ఈ నెల 25వ తేదీలోగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 8897964505ను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపికృష్ణ ఉన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కనిగిరి రూరల్: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రియర్షానంద అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు 0–40 ఏళ్ల వయస్సు కలిగిన వారికి సికిల్ సెల్ ఎనిమియా నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రియార్షనంద మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి సోకిన వారికి రక్త కణాలు తగ్గిపోవడం, కళ్లు పసుపు రంగులోకి రావడం, తీవ్రమైన కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కన్పిస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆకు కూరలు తీసుని ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. వ్యాధి లక్షణాలు కన్పించినవారు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. హెల్త్ సెక్రటరీ లక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి



మృతి చెందిన సత్తయ్య

టంగుటూరు: బావిలో జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన టంగుటూరు గ్రామ చెరువు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పేదాల సత్తయ్య(40) మధ్యాహ్నా భోజనం చేసిన తర్వాత తన ఇంటి దగ్గరలో ఉన్న బావిపై కూర్చుని ఉన్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడటంతో కొంత సమయం తర్వాత గ్రామస్తులు గుర్తించారు. అగ్నిమాపక శాఖ అధికారుల సహాయంతో బయటకు తీసి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఎస్సై పున్నారావు పరిశీలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ



ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: ప్రభుత్వ వైద్యశాలను మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ శుక్రవారం తనిఖీ చేశారు. రూ. 30 లక్షలతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, మరమ్మతులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రం సరిపోవడం లేదని, అదనపు గదులు కావాలని, పోస్ట్ మార్టం గది శిథిలావస్థకు చేరిందని వైద్యులు, సిబ్బంది చైర్మన్ గఫార్‌కు విన్నవించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ వెంకట సుబ్బయ్య, రేడియో గ్రాఫర్ దివాకర్, పలి పాల్గొన్నారు.

50 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిట్టపాలెం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ సందీప్ వైద్య క్యాంప్‌లో 50 మందికి డాక్టర్ దార్ల సందీప్ వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, జలుబు, దగ్గు, జ్వరం, తదితర వ్యాదులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు బాలింతకు రక్త పరీక్షలు, బీపీ సంఘ పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది, 104 వాహన వైద్య సిబ్బందిషేక్ మస్తాన్, డేవిడ్, ఎస్‌ఎం, ఎంఎల్ హెచ్‌పీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



జమ్ములపాలెం ప్రభుత్వ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



పాకల హైస్కూల్లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం



యోగా దినోత్సవంలో జడ్జి భరత్ చంద్ర



కనిగిరి: భవిత కేంద్రంలో యోగా శిక్షణ

కనిగిరి రూరల్: యోగాతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో యోగా శుక్రవారం నిర్వహించారు. సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం, తదితర యోగా సనాలు చేశారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక భవితా కేంద్రంలో అంతర్జాతీయ యోగా వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యోగా శిక్షణ శిబిరాన్ని ఎంఈఓలు డీవీ సుబ్బారావు, యువీ నారాయణరెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు యోగా తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని చెప్పారు. ఐఈఆర్‌సీలు గోపాల కృష్ణా, సైమన్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: యోగాతో పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారని హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రువారం ఘనంగా నిర్వహించారు. పీడీ తుల్లిబిల్లి అశోక్‌బాబు విద్యార్థులతో సూర్య నమస్కారాలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను హెచ్‌ఎం డీవీఎస్ ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పి.హజరత్తయ్య విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యం యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం

సీఎస్‌పురం (పామూరు): నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల డీన్స్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి.వీ రన్నగౌడ్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం శుక్రవారం మండల కేంద్రమైన సీఎస్‌పురంతో పాటు మండలంలోని శీలంవారిపల్లి కళాశాలతోపాటు చెన్నపునాయునిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది వ్యాయామం కాదని.. మనస్సును, శరీరాన్ని, ఆత్మను ఏకంచేసే మహోన్నత సంధానం అన్నారు. ప్రతిఒక్కరూ నిత్యం గంటసేపయినా యోగా చేయాలని తద్వారా మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెన్నపునాయునిపల్లెలో హెచ్‌ఎం ఎస్‌యం చాంద్‌బాషా ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్ విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ఫిజికల్ డైరెక్టర్లు బందారు రవీంద్రబాబు, బి.మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

పామూరు: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గద్దే ఏడుకొండలు, రంగారావు యోగా కేంద్రం నిర్వాహకులు డాక్టర్ రామినేని రంగారావు అన్నారు. పామూరులోని పలుచోట్ల యోగాసనాలు వేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నిత్యం గంటసేపయినా యోగా చేయాలన్నారు. యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయన్నారు.



సీఎస్‌పురంలో యోగాడే సందర్భంగా ధ్యానం చేస్తున్న విద్యార్థులు



సీఎస్‌పురం : ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో యోగా చేస్తున్న డాక్టర్లు, ప్రజలు



సీఎస్‌పురం : యోగా చేస్తున్న విద్యార్థులు

కొత్తది వద్దట.. పాతదే ముద్దట!

- నందనవనంలో రూ.50 లక్షలతో గ్రామ సచివాలయ భవనం
- టీడీపీ అధికారం చేపట్టడంతో ఆ భవనం వద్దని సర్పంచ్ భర్త పంతం
- ఆయన ఒత్తిడితో తలలు పట్టుకుంటున్న అధికారులు, సిబ్బంది
- అందరికీ అనుకూలంగా ఉన్న భవనాన్ని మార్చే యత్నంపై గ్రామస్తుల విస్మయం



జరుగుమల్లి మండలం నందనవనం గ్రామ సచివాలయ భవనం

జరుగుమల్లి(సింగరాయకొండ): గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, ఉద్యోగులు విధులు నిర్వర్తించేందుకు నూతన భవనాలు నిర్మించారు. జరుగుమల్లి మండలం నందనవనం గ్రామంలోనూ సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయంతో అత్యాధునిక వసతులతో సచివాలయం ఏర్పాటు చేశారు. పాత పంచాయతీ కార్యాలయం ఇరుకు గదుల్లో ఉండటంతో అటు ప్రజలు, ఇటు సిబ్బంది కొంత కాలం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నూతన భవనం అన్ని విధాలా సౌకర్యంగా ఉండటంతో ప్రజలు, సచివాలయ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. కానీ, టీడీపీ అధికారంలోకి రావడంతో సర్పంచ్ ఉప్పలపాటి వెంకట సింధూరి భర్త ప్రవీణ్ పాత పంచాయతీ కార్యాలయంలోనే సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తించాలని హుకుం జారీ చేశారు. నూతన సచివాలయ భవనాన్ని మూసేసి పాత భవనంలోకి మారాలంటూ రెండు రోజులుగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుపై ఒత్తిడి పెంచాడు. ఈ విషయం తెలిసిన వైఎస్సార్ సీపీ నాయకుడు స్వర్ణ హరిబాబు ఆధ్వర్యంలో గ్రామ ఎంపీటీసీ, మండల కోఆప్షన్ సభ్యురాలు, వార్డు మెంబర్లు శుక్రవారం ఎంపీడీఓ జలజాక్షికి వినతి పత్రం ఇచ్చేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. ఆమె అందుబాటులో లేకపోవటంతో సమస్యను ఫోన్ ద్వారా వివరించి నూతన భవనంలోనే సచివాలయాన్ని కొనసాగించాలని కోరారు. అయితే సర్పంచ్ భర్త ప్రవీణ్ మాత్రం ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఆదివారం తన అనుచరులతో గ్రామ సచివాలయంలోని సామగ్రిని పాత పంచాయతీ కార్యాలయానికి మారుస్తానని, సోమవారం నుంచి అక్కడే విధులు నిర్వహించేలా చేస్తానని కార్యదర్శి శ్రీనివాసరావుకు తెగేసి చెప్పినట్లు సమాచారం. దీనిపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును వివరణ కోరగా పాత భవనంలోకి కార్యాలయాన్ని మార్చాలని సర్పంచ్ భర్త ఒత్తిడి చేయడం వాస్తవమేనని తెలిపారు. ఎంపీడీఓ జలజాక్షిని వివరణ కోరగా పాత భవనం అనుకూలంగా లేదు కాబట్టే గ్రామ సచివాలయానికి నూతన భవనాన్ని ప్రభుత్వం నిర్మించిందని పేర్కొన్నారు. ఒకవేళ బలవంతంగా మారిస్తే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండండి



సింగరాయకొండ గురుకుల పాఠశాలలో మలేరియాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఉజ్వల



మద్రిపూడిలో తొట్లలో మురుగు తొలగిస్తున్న దృశ్యం

సింగరాయకొండ: ప్రాణాంతకమైన మలేరియా జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ఉజ్వల పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బాలయోగినగర్, గురుకుల పాఠశాలలో మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఉజ్వల మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు మలేరియాపై అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి భాస్కర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

మద్రిపూడి: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్రిపూడి పంచాయతీ కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. డ్రైడే సందర్భంగా శుక్రవారం మద్రిపూడి పడమటి బజారు, తూర్పు బజారు, గౌడాస్ కాలనీ, నడిగడ్డ సెంటర్‌లో ఇంటింటికీ తిరిగి తొట్లలో ఉన్న మురుగు తొలగించారు. ఆయన వెంట ఏఎన్‌ఎం జి.పుణ్యవతి, కె.రత్తమ్మ, పి.శైలజా, వై.రమణ ఉన్నారు.

అనధికారిక బ్యార్నీలు నిర్మించరాదు

టంగుటూరు: పొగాకు రైతులు బోర్డు అనుమతి లేకుండా నిర్మించరాదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం జరిగిన వేలంలో పొందూరు క్లస్టరు గ్రామాలకి చెందిన రైతులు 926 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 878 కొనుగోలు చేశారు. 48 బేళ్లు తిరస్కరించారు. గరిష్ట ధర రూ.335 కాగా, కనిష్ట ధర రూ.205 పలకగా, సరాసరి రూ.280.51 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 41 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కొండారెడ్డిపల్లిలో పారిశుద్ధ్య పనులు



కొండారెడ్డిపల్లిలో పనులు చేస్తున్న కార్మికులు

హనుమంతునిపాడు: మండల పరిధి కొండారెడ్డి పల్లి పంచాయతీలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ, మెయిన్ గ్రామంలో పాఠశాలల వద్ద, నీటి ట్యాంకులు, బోర్లు, మంచినీటి బోర్ల వద్ద మురుగు నిల్వ లేకుండా పనులు చేయించారు. కాకుండా బ్లీచింగ్, సున్నం చల్లించారు.

పొగాకు సరాసరి ధర రూ.314.99

కొండపి(సింగరాయకొండ): కొండపి పొగాకు వేలం కేంద్రంలో సరాసరి ధర కేజీ రూ.314.99 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం చౌటపాలెం, దాదానాయుడుపాలెం, రామాయపాలెం, పోలిరెడ్డిపాలెం, దాసరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 1308 బేళ్లు వేలానికి తీసుకురాగా అందులో 1,227 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 81 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర రూ.335, కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.314.99 పలికింది. వేలంలో 29 మంది వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బోర్డు సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సిబ్బంది యోగాసనాలు వేశారు.

అధికార బలంతో పట్టా భూమి కబ్జా

- బాధితుడి ఫిర్యాదుపై మండల అధికారుల కాలయాపన
- జిల్లా అధికారులను కలిసి మొరపెట్టుకున్న పట్టాదారులు
- కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నేడు తహసీల్దార్ విచారణ



ఆక్రమిత భూమిలో ఇళ్లు నిర్మిస్తున్న దృశ్యం

ఒంగోలు: కొండపి మండలం పెట్లూరు గ్రామంలో సర్వే నెంబర్ 450లో 4.40 ఎకరాల భూమిని వైఎస్సార్ సీపీ సానుభూతిపరులైన కల్లూరి చెంచురామయ్య, చంద్రమౌళి పేరుపై 2010లో రిజిస్టర్ అయింది. అయితే ఆ భూమిలో సాగుకు ఎస్సీ కాలనీ వాసులు ఆటంకం కలిగిస్తున్నారని 2012లో వారు కోర్టును ఆశ్రయించారు. వీరికి కందుకూరు సివిల్ కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఇటీవల టీడీపీ అధికారంలోకి రాగానే అదే గ్రామానికి చెందిన నాయకులు ఎస్సీ కాలనీ వాసులను రెచ్చగొట్టి భూమిలోకి ప్రవేశించేలా చేయడం చర్చనీయాంశమైంది. భూమిని ఆక్రమించడమే కాకుండా అక్రమంగా ఇళ్లు నిర్మిస్తుండటంతో పలుమార్లు తహసీల్దార్, ఎస్సైకి ఫిర్యాదు చేసినా కాలయాపన చేస్తున్నారే తప్ప అక్రమ కట్టడాలను ఆపడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ నెల 10న కల్లూరి చెంచురామయ్య, శ్రీనివాసరావు, హరిబాబు, 18వ తేదీన కల్లూరి చెంచురామయ్య, ఇతరులు కలిసి పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్‌లో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. స్పందించిన కలెక్టర్ మండల అధికారులకు భూ వివాదాన్ని పరిష్కరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై తహసీల్దార్ బి.కిరణ్ కుమార్‌ను వివరణ కోరగా భూఆక్రమణ ఫిర్యాదుపై శనివారం ఉదయం 11 గంటలకు విచారణ చేపడుతున్నామని, వివాదానికి సంబంధించిన వ్యక్తులకు నోటీసులు ఇచ్చామన్నారు. నోటీసులు తీసుకోని వారికి రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపించామన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన ఉండాలి



కరదీపికలతో రైతులు, అధికారులు



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి శైలజా రాణి

సీఎస్‌పురం(పామూరు): మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని అనంతపురం జిల్లా వనరుల కేంద్రం ఏఓ శైలజారాణి, వెంకటశేషమ్మ, స్థానిక ఏఓ కంచం రాధలు అన్నారు. స్థానిక 2వ రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ 2024–25 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ఖరీఫ్ సీజన్లో సాగుచేసే ప్రధాన పంటల్లో అధిక దిగుబడి సాధించడంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటిని అధికమించేందుకు రైతులు చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. స్థానిక ఏఓ రాధ మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే ప్రధాన పంటలు సాగు పద్ధతులు, జాగ్రత్తలు వివరించి, ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం 50 రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లా వనరుల కేంద్ర ఏఓ శైలజారాణి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడాలని వివరించి వాటి ప్రాముఖ్యత వివరించారు. మరో ఏఓ వి.వెంకటశేషమ్మ ప్రధాన పంటలను ఆశించే తెగుళ్లు వాటి నివారణ మార్గాలను వివరించారు. అనంతరం మేలైన యాజమాన్య పద్ధతులపై వివరాలతో కూడిన పుస్తకాలను రైతులకు అందజేశారు.

యాజమాన్య పద్ధతులతో పంటకు లాభం

వెలిగండ్ల: రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటల్లో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఏ. శైలజా రాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్‌లో సాగు చేసే పంటలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయాధికారి ఎస్. రంగాకృష్ణ మాట్లాడుతూ 50 శాతం రాయితీతో పచ్చి రొట్టె విత్తనాలు సబ్సిడీపై ఇస్తున్నామన్నారు. వ్యవసాయంలో జీవన ఎరువులు, సేంద్రియ ఎరువుల ప్రాముఖత ఎక్కువగా ఉందన్నారు. ప్రధాన పంటల్లో ఆశించే పురుగులు, తెగుళ్లు వాటి నివారణ మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి వి. వెంకట శేషమ్మ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలి



అవగాహన ర్యాలీ చేస్తున్న అధికారులు



పీసీపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీపీఓ సుబ్బారావు

కొండపి(సింగరాయకొండ): గ్రామాల్లోని బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీఓ నాగమణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా జూలై 12వ తేదీ వరకు ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి బడి బయట ఉన్న 6 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తహసీల్దార్ బి.కిరణ్ కుమార్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు సురేఖ, రామారావు, ఏపీఎం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలో 14 ఏళ్లలోపు పిల్లలంతా బడిలో ఉండాలని ఎంపీడీఓ వెంకట సుబ్బారావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. బడిలో లేకపోతే బడిలో ఉండేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ పద్మావతి, ఏపీఓ సుబ్బారావు, ఏపీఎం సత్యానందం, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

ఫీల్డ్ ఆఫీసర్ సేవలు ఎనలేనివి



కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న గ్రామ సమాఖ్య సంఘాల అధ్యక్షులు

సీఎస్‌పురం (పామూరు): పొదుపు సంఘాల వారికి సకాలంలో రుణాలు ఇచ్చి వారి ఆర్థిక బలోపేతానికి కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ త్యాగరాజన్ కృషి ఎనలేనిదని బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంజయ్, ఏపీఎం విద్యాసాగర్ అన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తూ బదిలీపై విశాఖపట్నంకు వెళ్తున్న త్యాగరాజన్‌ను పొదుపు సంఘాల వారు ఘనంగా సన్మానించారు. ఏపీఎం విద్యాసాగర్ మాట్లాడుతూ పొదుపు మహిళలకు విరివిగా రుణాలు మంజూరుచేశారన్నారు. మేనేజర్ సతీష్‌కుమార్, సిబ్బంది గురుమూర్తి, సీసీలు మస్తాన్‌రెడ్డి, నారాయణమ్మ, కాశయ్య, ఏవో సువార్తమ్మ, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలి



ఏపీఓకు వినతి పత్రం అందిస్తున్న మోజేస్, రాము

టంగుటూరు: ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలని వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు మోజేసు, రాము కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఏపీఓ సుభాషిణికి కూలీల తరపున వినతి పత్రం అందించారు. పనులు ఆపిన ప్రాంతాల్లో తక్షణమే పునరుద్ధరించాలని, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలి, 30 రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, ప్రతి గ్రూపునకు టెంట్, మెడికల్ కిట్ ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదంలో వేతనదారులు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. కుటుంబానికి 200 రోజులు పని, రోజుకి రూ.600 వేతనం ఇవ్వాలని, అవినీతిని అరికట్టాలన్నారు. వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేద కూలీలకు గతంలో మాదిరి ప్రోత్సాహకాలు కల్పించి, నిధులు పెంచి పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పనులు ప్రారంభించకపోవడంపై ఏపీఓ సుభాషిణిని వివరణ కోరగా.. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కావడం లేదని, సమస్య పరిష్కరించి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.

క్లుప్తంగా

ఉచిత కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

కొండపి(సింగరాయకొండ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత కోర్సులను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు తెలియజేశారు. కొండపిలోని స్కిల్ హబ్ సెంటర్ ద్వారా మెషీన్ ఆపరేటర్ (టైలరింగ్), డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో మూడు నెలలుపాటు ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పదో తరగతి, ఐటీఐ చదివి 16 నుంచి 40 ఏళ్ల వయసున్న వారు అర్హులని స్పష్టం చేశారు. ఈ నెల 25వ తేదీలోగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 8897964505ను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపికృష్ణ ఉన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కనిగిరి రూరల్: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రియర్షానంద అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు 0–40 ఏళ్ల వయస్సు కలిగిన వారికి సికిల్ సెల్ ఎనిమియా నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రియార్షనంద మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి సోకిన వారికి రక్త కణాలు తగ్గిపోవడం, కళ్లు పసుపు రంగులోకి రావడం, తీవ్రమైన కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కన్పిస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆకు కూరలు తీసుని ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. వ్యాధి లక్షణాలు కన్పించినవారు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. హెల్త్ సెక్రటరీ లక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి


మృతి చెందిన సత్తయ్య

టంగుటూరు: బావిలో జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన టంగుటూరు గ్రామ చెరువు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పేదాల సత్తయ్య(40) మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత తన ఇంటి దగ్గరలో ఉన్న బావిపై కూర్చుని ఉన్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడటంతో కొంత సమయం తర్వాత గ్రామస్తులు గుర్తించారు. అగ్నిమాపక శాఖ అధికారుల సహాయంతో బయటకు తీసి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఎస్సై పున్నారావు పరిశీలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ


ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: ప్రభుత్వ వైద్యశాలను మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ శుక్రవారం తనిఖీ చేశారు. రూ. 30 లక్షలతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, మరమ్మతులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రం సరిపోవడం లేదని, అదనపు గదులు కావాలని, పోస్ట్ మార్టం గది శిథిలావస్థకు చేరిందని వైద్యులు, సిబ్బంది చైర్మన్ గఫార్‌కు విన్నవించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ వెంకట సుబ్బయ్య, రేడియో గ్రాఫర్ దివాకర్, వలి పాల్గొన్నారు.

50 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిట్టపాలెం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ సందీప్ వైద్య క్యాంప్‌లో 50 మందికి డాక్టర్ దార్ల సందీప్ వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, జలుబు, దగ్గు, జ్వరం, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు బాలింతకు రక్త పరీక్షలు, టీబీ సంఘ పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది, 104 వాహన వైద్య సిబ్బందిషేక్ మస్తాన్, డేవిడ్, ఎన్‌ఎం, ఎంఎల్ హెచ్‌పీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


జమ్ములపాలెం ప్రభుత్వ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు


పాకల హైస్కూల్లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం


యోగా దినోత్సవంలో జడ్జి భరత్ చంద్ర


కనిగిరి: భవిత కేంద్రంలో యోగా శిక్షణ

కనిగిరి రూరల్: యోగాతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో యోగా శుక్రవారం నిర్వహించారు. సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం, తదితర యోగా సనాలు చేశారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక భవితా కేంద్రంలో అంతర్జాతీయ యోగా వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యోగా శిక్షణ శిబిరాన్ని ఎంఈఓలు డీవీ సుబ్బారావు, యువీ నారాయణరెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు యోగా తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని చెప్పారు. ఐఈఆర్‌సీలు గోపాల కృష్ణ, సైమన్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: యోగాతో పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారని హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రువారం ఘనంగా నిర్వహించారు. పీడీ తుల్లిబిల్లి అశోక్‌బాబు విద్యార్థులతో సూర్య నమస్కారాలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను హెచ్‌ఎం డీవీఎస్ ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పి.హజరత్తయ్య విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యం యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం

సీఎస్‌పురం (పామూరు): నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల డీన్స్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి.వీ రన్నగౌడ్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం శుక్రవారం మండల కేంద్రమైన సీఎస్‌పురంతో పాటు మండలంలోని శీలంవారిపల్లి కళాశాలతోపాటు చెన్నపునాయునిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది వ్యాయామం కాదని.. మనస్సును, శరీరాన్ని, ఆత్మను ఏకంచేసే మహోన్నత సంధానం అన్నారు. ప్రతిఒక్కరూ నిత్యం గంటసేపయినా యోగా చేయాలని తద్వారా మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెన్నపునాయునిపల్లెలో హెచ్‌ఎం ఎస్‌యం చాంద్‌బాషా ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్ విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ఫిజికల్ డైరెక్టర్లు బందారు రవీంద్రబాబు, బి.మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

పామూరు: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గద్దే ఏడుకొండలు, రంగారావు యోగా కేంద్రం నిర్వాహకులు డాక్టర్ రామినేని రంగారావు అన్నారు. పామూరులోని పలుచోట్ల యోగాసనాలు వేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నిత్యం గంటసేపయినా యోగా చేయాలన్నారు. యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయన్నారు.


సీఎస్‌పురంలో యోగాడే సందర్భంగా ధ్యానం చేస్తున్న విద్యార్థులు


సీఎస్‌పురం : ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో యోగా చేస్తున్న డాక్టర్లు, ప్రజలు


సీఎస్‌పురం : యోగా చేస్తున్న విద్యార్థులు

కొత్తది వద్దట.. పాతదే ముద్దట!

- నందనవనంలో రూ.50 లక్షలతో గ్రామ సచివాలయ భవనం
- టీడీపీ అధికారం చేపట్టడంతో ఆ భవనం వద్దని సర్పంచ్ భర్త పంతం
- ఆయన ఒత్తిడితో తలలు పట్టుకుంటున్న అధికారులు, సిబ్బంది
- అందరికీ అనుకూలంగా ఉన్న భవనాన్ని మార్చే యత్నంపై గ్రామస్తుల విస్మయం


జరుగుమల్లి మండలం నందనవనం గ్రామ సచివాలయ భవనం

జరుగుమల్లి(సింగరాయకొండ): గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, ఉద్యోగులు విధులు నిర్వర్తించేందుకు నూతన భవనాలు నిర్మించారు. జరుగుమల్లి మండలం నందనవనం గ్రామంలోనూ సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయంతో అత్యాధునిక వసతులతో సచివాలయం ఏర్పాటు చేశారు. పాత పంచాయతీ కార్యాలయం ఇరుకు గదుల్లో ఉండటంతో అటు ప్రజలు, ఇటు సిబ్బంది కొంత కాలం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నూతన భవనం అన్ని విధాలా సౌకర్యంగా ఉండటంతో ప్రజలు, సచివాలయ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. కానీ, టీడీపీ అధికారంలోకి రావడంతో సర్పంచ్ ఉప్పలపాటి వెంకట సింధూరి భర్త ప్రవీణ్ పాత పంచాయతీ కార్యాలయంలోనే సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తించాలని హుకుం జారీ చేశారు. నూతన సచివాలయ భవనాన్ని మూసేసి పాత భవనంలోకి మారాలంటూ రెండు రోజులుగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుపై ఒత్తిడి పెంచాడు. ఈ విషయం తెలిసిన వైఎస్సార్ సీపీ నాయకుడు స్వర్ణ హరిబాబు ఆధ్వర్యంలో గ్రామ ఎంపీటీసీ, మండల కోఆప్షన్ సభ్యురాలు, వార్డు మెంబర్లు శుక్రవారం ఎంపీడీఓ జలజాక్షికి వినతి పత్రం ఇచ్చేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. ఆమె అందుబాటులో లేకపోవటంతో సమస్యను ఫోన్ ద్వారా వివరించి నూతన భవనంలోనే సచివాలయాన్ని కొనసాగించాలని కోరారు. అయితే సర్పంచ్ భర్త ప్రవీణ్ మాత్రం ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఆదివారం తన అనుచరులతో గ్రామ సచివాలయంలోని సామగ్రిని పాత పంచాయతీ కార్యాలయానికి మారుస్తానని, సోమవారం నుంచి అక్కడే విధులు నిర్వహించేలా చేస్తానని కార్యదర్శి శ్రీనివాసరావుకు తెగేసి చెప్పినట్లు సమాచారం. దీనిపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును వివరణ కోరగా పాత భవనంలోకి కార్యాలయాన్ని మార్చాలని సర్పంచ్ భర్త ఒత్తిడి చేయడం వాస్తవమేనని తెలిపారు. ఎంపీడీఓ జలజాక్షిని వివరణ కోరగా పాత భవనం అనుకూలంగా లేదు కాబట్టే గ్రామ సచివాలయానికి నూతన భవనాన్ని ప్రభుత్వం నిర్మించిందని పేర్కొన్నారు. ఒకవేళ బలవంతంగా మారిస్తే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండండి


సింగరాయకొండ గురుకుల పాఠశాలలో మలేరియాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఉజ్వల



మర్రిపూడిలో తొట్లలో మురుగు తొలగిస్తున్న దృశ్యం

సింగరాయకొండ: ప్రాణాంతకమైన మలేరియా జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ఉజ్వల పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బాలయోగినగర్, గురుకుల పాఠశాలలో మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఉజ్వల మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు మలేరియాపై అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి భాస్కర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

మర్రిపూడి: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మర్రిపూడి పంచాయతీ కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. డ్రైడే సందర్భంగా శుక్రవారం మర్రిపూడి పడమటి బజారు, తూర్పు బజారు, గౌడాస్ కాలనీ, నడిగడ్డ సెంటర్‌లో ఇంటింటికీ తిరిగి తొట్లలో ఉన్న మురుగు తొలగించారు. ఆయన వెంట ఏఎన్‌ఎం జి.పుణ్యవతి, కె.రత్తమ్మ, పి.శైలజా, వై.రమణ ఉన్నారు.

కొండారెడ్డిపల్లిలో పారిశుద్ధ్య పనులు


కొండారెడ్డిపల్లిలో పనులు చేస్తున్న కార్మికులు

హనుమంతునిపాడు: మండల పరిధి కొండారెడ్డిపల్లి పంచాయతీలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ, మెయిన్ గ్రామంలో పాఠశాలల వద్ద, నీటి ట్యాంకులు, బోర్లు, మంచినీటి బోర్ల వద్ద మురుగు నిల్వ లేకుండా పనులు చేయించారు. కాకుండా బ్లీచింగ్, సున్నం చల్లించారు.

అనధికారిక బ్యార్నీలు నిర్మించరాదు

టంగుటూరు: పొగాకు రైతులు బోర్డు అనుమతి లేకుండా నిర్మించరాదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం జరిగిన వేలంలో పొందూరు క్లస్టరు గ్రామాలకి చెందిన రైతులు 926 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 878 కొనుగోలు చేశారు. 48 బేళ్లు తిరస్కరించారు. గరిష్ట ధర రూ.335 కాగా, కనిష్ట ధర రూ.205 పలకగా, సరాసరి రూ.280.51 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 41 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పొగాకు సరాసరి ధర రూ.314.99

కొండపి(సింగరాయకొండ): కొండపి పొగాకు వేలం కేంద్రంలో సరాసరి ధర కేజీ రూ.314.99 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం చౌటపాలెం, దాదానాయుడుపాలెం, రామాయపాలెం, పోలిరెడ్డిపాలెం, దాసరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 1308 బేళ్లు వేలానికి తీసుకురాగా అందులో 1,227 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 81 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర రూ.335, కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.314.99 పలికింది. వేలంలో 29 మంది వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బోర్డు సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సిబ్బంది యోగాసనాలు వేశారు.

అధికార బలంతో పట్టా భూమి కబ్జా

- బాధితుడి ఫిర్యాదుపై మండల అధికారుల కాలయాపన
- జిల్లా అధికారులను కలిసి మొరపెట్టుకున్న పట్టాదారులు
- కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నేడు తహసీల్దార్ విచారణ


ఆక్రమిత భూమిలో ఇళ్లు నిర్మిస్తున్న దృశ్యం

ఒంగోలు: కొండపి మండలం పెట్లూరు గ్రామంలో సర్వే నెంబర్ 450లో 4.40 ఎకరాల భూమిని వైఎస్సార్ సీపీ సానుభూతిపరులైన కల్లూరి చెంచురామయ్య, చంద్రమౌళి పేరుపై 2010లో రిజిస్టర్ అయింది. అయితే ఆ భూమిలో సాగుకు ఎస్సీ కాలనీ వాసులు ఆటంకం కలిగిస్తున్నారని 2012లో వారు కోర్టును ఆశ్రయించారు. వీరికి కందుకూరు సివిల్ కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఇటీవల టీడీపీ అధికారంలోకి రాగానే అదే గ్రామానికి చెందిన నాయకులు ఎస్సీ కాలనీ వాసులను రెచ్చగొట్టి భూమిలోకి ప్రవేశించేలా చేయడం చర్చనీయాంశమైంది. భూమిని ఆక్రమించడమే కాకుండా అక్రమంగా ఇళ్లు నిర్మిస్తుండటంతో పలుమార్లు తహసీల్దార్, ఎస్సైకి ఫిర్యాదు చేసినా కాలయాపన చేస్తున్నారే తప్ప అక్రమ కట్టడాలను ఆపడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ నెల 10న కల్లూరి చెంచురామయ్య, శ్రీనివాసరావు, హరిబాబు, 18వ తేదీన కల్లూరి చెంచురామయ్య, ఇతరులు కలిసి పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్‌లో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. స్పందించిన కలెక్టర్ మండల అధికారులకు భూ వివాదాన్ని పరిష్కరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై తహసీల్దార్ బి.కిరణ్ కుమార్‌ను వివరణ కోరగా భూఆక్రమణ ఫిర్యాదుపై శనివారం ఉదయం 11 గంటలకు విచారణ చేపడుతున్నామని, వివాదానికి సంబంధించిన వ్యక్తులకు నోటీసులు ఇచ్చామన్నారు. నోటీసులు తీసుకోని వారికి రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపించామన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన ఉండాలి


కరదీపికలతో రైతులు, అధికారులు


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి శైలజా రాణి

సీఎస్‌పురం(పామూరు): మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని అనంతపురం జిల్లా వనరుల కేంద్రం ఏఓ శైలజారాణి, వెంకటశేషమ్మ, స్థానిక ఏఓ కంచం రాధలు అన్నారు. స్థానిక 2వ రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ 2024–25 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ఖరీఫ్ సీజన్లో సాగుచేసే ప్రధాన పంటల్లో అధిక దిగుబడి సాధించడంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటిని అధికమించేందుకు రైతులు చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. స్థానిక ఏఓ రాధ మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే ప్రధాన పంటలు సాగు పద్ధతులు, జాగ్రత్తలు వివరించి, ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం 50 రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లా వనరుల కేంద్ర ఏఓ శైలజారాణి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడాలని వివరించి వాటి ప్రాముఖ్యత వివరించారు. మరో ఏఓ వి.వెంకటశేషమ్మ ప్రధాన పంటలను ఆశించే తెగుళ్ల వాటి నివారణ మార్గాలను వివరించారు. అనంతరం మేలైన యాజమాన్య పద్ధతులపై వివరాలతో కూడిన పుస్తకాలను రైతులకు అందజేశారు.

యాజమాన్య పద్ధతులతో పంటకు లాభం

వెలిగండ్ల: రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటల్లో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఏ.శైలజా రాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్‌లో సాగు చేసే పంటలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయాధికారి ఎన్. రంగాకృష్ణ మాట్లాడుతూ 50 శాతం రాయితీతో పచ్చి రొట్టె విత్తనాలు సబ్సిడీపై ఇస్తున్నామన్నారు. వ్యవసాయంలో జీవన ఎరువులు, సేంద్రియ ఎరువుల ప్రాముఖత ఎక్కువగా ఉందన్నారు. ప్రధాన పంటల్లో ఆశించే పురుగులు, తెగుళ్ల వాటి నివారణ మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి వి. వెంకటశేషమ్మ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలి


అవగాహన ర్యాలీ చేస్తున్న అధికారులు

కొండపి(సింగరాయకొండ): గ్రామాల్లోని బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీఓ నాగమణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా జూలై 12వ తేదీ వరకు ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి బడి బయట ఉన్న 6 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తహసీల్దార్ బి.కిరణ్ కుమార్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు సురేఖ, రామారావు, ఏపీఎం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలో 14 ఏళ్లలోపు పిల్లలంతా బడిలో ఉండాలని ఎంపీడీఓ వెంకట సుబ్బారావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. బడిలో లేకపోతే బడిలో ఉండేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ పద్మావతి, ఏపీఓ సుబ్బారావు, ఏపీఎం సత్యానందం, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు ఉన్నారు.


పీసీపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీపీఓ సుబ్బారావు

ఫీల్డ్ ఆఫీసర్ సేవలు ఎనలేనివి


కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న గ్రామ సమాఖ్య సంఘాల అధ్యక్షులు

సీఎస్‌పురం (పామూరు): పొదుపు సంఘాల వారికి సకాలంలో రుణాలు ఇచ్చి వారి ఆర్థిక బలోపేతానికి కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ త్యాగరాజన్ కృషి ఎనలేనిదని బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంజయ్, ఏపీఎం విద్యాసాగర్ అన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తూ బదిలీపై విశాఖపట్నంకు వెళ్తున్న త్యాగరాజన్‌ను పొదుపు సంఘాల వారు ఘనంగా సన్మానించారు. ఏపీఎం విద్యాసాగర్ మాట్లాడుతూ పొదుపు మహిళలకు విరివిగా రుణాలు మంజూరుచేశారన్నారు. మేనేజర్ సతీష్‌కుమార్, సిబ్బంది గురుమూర్తి, సీసీలు మస్తాన్‌రెడ్డి, నారాయణమ్మ, కాశయ్య, ఏవో సువార్తమ్మ, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలి


ఏపీఓకు వినతి పత్రం అందిస్తున్న మోజేస్, రాము

టంగుటూరు: ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలని వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు మోజేసు, రాము కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఏపీఓ సుభాషిణికి కూలీల తరపున వినతి పత్రం అందించారు. పనులు ఆపిన ప్రాంతాల్లో తక్షణమే పునరుద్ధరించాలని, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలి, 30 రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, ప్రతి గ్రూపునకు టెంట్, మెడికల్ కిట్ ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదంలో వేతనదారులు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. కుటుంబానికి 200 రోజులు పని, రోజుకి రూ.600 వేతనం ఇవ్వాలని, అవినీతిని అరికట్టాలన్నారు. వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేద కూలీలకు గతంలో మాదిరి ప్రోత్సాహకాలు కల్పించి, నిధులు పెంచి పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పనులు ప్రారంభించకపోవడంపై ఏపీఓ సుభాషిణిని వివరణ కోరగా.. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కావడం లేదని, సమస్య పరిష్కరించి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.